క్లుప్తంగా

శాశ్వత భూహక్కు పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంతో లబ్ధిదారులకు అధిక ప్రయోజనాలు చేకూరుతాయని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. గురువారం బుసాబద్ర పంచాయతీలో శాశ్వత భూహక్కు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఈఓపీఆర్‌డీ టి.వాసుదేవు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ బదరల విశ్వనాథం, పార్టీ నాయకులు నరసింహ, రామారావు, సతీష్, తామాడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులు



అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ హరికృష్ణ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులు అమలు చేయాలని ఈఓపీఆర్‌డీ కె.రామారావు ఆదేశించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను, కొత్తగా నిర్మించే భవనాల రుసుం, ఫిషింగ్ కాంప్లెక్స్‌ల అద్దెలు, వారపు సంతలు, వేలం పాటలు, ఇతరత్రా సేవలకు డిజిటల్ చెల్లింపులు చేయాలని సూచించారు. అనంతరం ట్రైనర్ హరికృష్ణ ద్వారా అవగాహన కల్పించారు.

మున్సిపల్ కార్మికుల మానవహారం



కార్మికుల నిరసన

ఇచ్ఛాపురం: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఇచ్ఛాపురం బస్టాండ్ కూడలిలో గురువారం మానవహారం చేపట్టారు. మున్సిపల్ కార్మిక నాయకుడు రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది సమాన పనికి సమాన వేతనమివ్వాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం అందజేయాలని నినాదాలు చేశారు.

జగనన్న కాలనీకి విద్యుత్ సౌకర్యం



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్, నాయకులు

టెక్కలి: మండలంలోని కె.కొత్తూరులో వైఎస్సార్ జగనన్న కాలనీకి గురువారం విద్యుత్ సదుపాయం కల్పించారు. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ మొర్రి శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పొందర శ్రీనివాస్, వార్డు సభ్యులు జె.సత్యం, విద్యుత్ సిబ్బంది ఎం.మధు, జె.జగన్, జి.రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

టెక్కలి: విజయవాడలో ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టెక్కలి డివిజన్ అధ్యక్షుడు ఎస్.మోహన్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

'సీఎం లక్ష్యం నెరవేరేలా చూడాలి'



పనులు పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం: ఉద్దానం ప్రాంతాన్ని పీడిస్తున్న కిడ్నీ వ్యాధి నుంచి ప్రజలను రక్షించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉద్దానం వాటర్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సీఎం లక్ష్యం నెరవేరేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. పట్టణంలోని బాహుదా నదిలో జలజీవన్ మిషన్ కింద ఉద్దానం ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఓహెచ్‌ఆర్ ఎస్ బావులను పంచాయతీ రాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఐఏఎస్ జెడ్పీ చైర్‌పర్సన్‌తో కలసి గురువారం ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఉద్దానం వాటర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సంధ్యారెడ్డి, జలజీవన్ మిషన్ చీఫ్ ఇంజనీర్ గాయత్రి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రసాద్, ఆశలత,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు భరోసా



బీమా నమోదు చేయిస్తున్న నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి, సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు

- టెక్కలిలో దువ్వాడ వాణిని గెలిపించే బాధ్యత అందరిది
- నియోజకవర్గ స్థాయి జేసీఎస్ ఇన్‌చార్జి, సచివాలయ కన్వీనర్ల బీమా నమోదులో పార్టీ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి

టెక్కలి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాలకు భవిష్యత్ ఉంటుందనే నమ్మకానికి నవరత్నాల పథకాల లబ్ధి నిదర్శనంగా మారిందని, వైఎస్సార్ సీపీ కోసం పని చేస్తున్న ప్రతి జగనన్న సైనికుడికీ భరోసా కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించారని, ఇందులో భాగంగానే జేసీఎస్ ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని పాతఃర్ట టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి అన్నారు. టెక్కలిలో నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అధ్యక్షతన గురువారం 'జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి జేసీఎస్ ఇన్‌చార్జి, సచివాలయ కన్వీర్లకు బీమా నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో దశాబ్దాల కలగా ఉన్న పోర్టును సాకారం చేసిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని వెల్లడించారు. పోర్టుతో ఈ ప్రాంతంలో లక్షలాది మందికి ఉపాధి కలుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ వాణిని గెలిపించేందుకు సమష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమన్వయకర్త వాణి మాట్లాడుతూ టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత జేసీఎస్ ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అచ్చెన్నాయుడుకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. నిమ్మాడలో అచ్చెన్నాయుడు, ఆయన సోదరుడు హరిప్రసాద్ చేసిన భూ కబ్జాల బాగోతం అందరికీ తెలుసునని మండిపడ్డారు. కార్యకర్తల్లో ఎటువంటి విభేదాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమష్టిగా పనిచేసి పార్టీ గెలుపును సీఎంకు జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పి.వసంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జిలు ఎస్.మోహన్, ఎం.భాస్కర్‌రెడ్డి, జె.జయరాం, జి.నాగు, నాయకులు చింతాడ గణపతి, ఎస్.ఉషారాణి, వై.చక్రవర్తి, కె.రామరాజు, ఎం.అప్పారావు, బి.నాగేశ్వరరావు, డి.రామకృష్ణారెడ్డి, కె.సతీష్, కె.జగన్నాయకులు, జి.వి.రెడ్డి మాష్టారు, కె.ధర్మారావు, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, పి.శ్రీనివాస్, బి.మధు, జి.అప్పలరెడ్డి, ఎన్.భీమారావు, ఎస్.సుధాకర్, ఎన్.సత్యరాజ్, ఆర్.మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవేణిని గెలిపించండి



అన్నాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పేరాడ తిలక్

నందిగాం: అన్నాపురం సర్పంచ్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న బార్నాన ఇంద్రవేణిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. గురువారం ఇంద్రవేణికి మద్దతుగా ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి అన్నాపురం, కరజాడ, సవర కొత్తూరులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మంచం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కురమాన బాలకృష్ణ, చిన్ని జోగారావు, తమిరె ఫల్గుణరావు, వైస్ ఎంపీపీలు రేగల లక్ష్మీకాంతం, సువ్వారి వసంత్, సర్లాన బైరాగి, అంబోడి విష్ణు, బార్నాన బాలకృష్ణ, రోణంకి ధర్మారావు, లవునిపల్లి ధనరాజ్, మడపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, కణితి నారాయణ మూర్తి, తమిరె రాజు, శేషగిరి, మడపాల తిరుపతి రావు, బార్నాన జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి ఉన్నత పాఠశాల ప్రహరీ చుట్టూ ముళ్ల పొదలను జేసీబీతో సర్పంచ్ తుంగాన సుశీల నేతృత్వంలో గురువారం తొలగింపజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర రావు, టి.ధర్మరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే రెడ్డిక సామాజిక వర్గం మద్దతు



మాట్లాడుతున్న రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన రెడ్డిక సామాజికవర్గం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్‌కే మద్దతు ఇస్తుందని మండల రెడ్డిక సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. రెడ్డిక సామాజికవర్గానికి పార్టీలో ప్రాధాన్యం కల్పించడం లేదని, నియోజకవర్గ రెడ్డిక సామాజికవర్గం వైఎస్సార్ సీపీని వీడుతున్నారంటూ సామాజిక మాధ్యమాలు, పత్రికల్లో వస్తున్న ప్రకటనలను ఖండించారు. ఈ సందర్భంగా గురువారం ఇచ్ఛాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలోనే తమ సామాజిక వర్గానికి సమన్యాయం జరిగిందన్నారు. రెండు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌తో పాటు రెండు ఎంపీపీ పదవులు, జెడ్పీటీసీ పదవులు ఇచ్చి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించినా వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, దుక్క ధనలక్ష్మి, పిట్ట మామయ్యరెడ్డి, లోపింటి దీనబంధు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, రంగాల కృష్ణారెడ్డి, దుక్క ఆనందొరెడ్డి, జయదేవ్, వి.మాధవరావు పాల్గొన్నారు.

పాఠశాల పున:ప్రారంభించాలని వినతి



పాఠశాల విద్యాకమిషనర్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి

కంచిలి: మండలంలోని బొగాబెణి పంచాయతీ బొనమాళి ప్రాథమిక పాఠశాలను మూసివేసి, పక్క గ్రామమైన జెన్నాగాయి స్కూల్లో విలీనం చేశారని, తిరిగి ఆ బడిని పున:ప్రారంభించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్‌ను సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు అమరావతిలోని సెక్రటేరియట్‌లో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, సీఐ శ్రీనివాసరావు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో పరిధిలో క్రైమ్ రేట్‌ను పూర్తి స్థాయిలో కట్టడి చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు అందరూ సహకరించాలని కాశీబుగ్గ సీఐ జి.శ్రీనివాసరావు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వార్డు నుంచి పదిమంది యువకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరుగుతుందని ముందుగా తెలిసినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ప్రభుత్వ విప్ శంకర్ పండా, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, సనపల సింహాచలం, గుజ్జు జోగారావు, శిష్టు గోపి, పప్పల ప్రసాద్, జోగి సతీష్, డిక్కల ఆనంద్, దున్న సత్యం, కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, రోణంకి శ్రీను, పోతనపల్లి హరిప్రసాద్, దున్న సత్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థులకు ప్రాధాన్యమివ్వాలి

టెక్కలి: ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యతగా వసతి గృహం సీట్లు ఇవ్వాలని ఏపీ నిరుద్యోగ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు టి.సూర్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి బి.రాజమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. టెక్కలి బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో అర్హత కలిగిన వారికి కాకుండా ఇతరులకు సీట్లు మంజూరు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొందరు వసతి గృహం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు, రోటరీ ప్రతినిధులు

కంచిలి : ఎటువంటి సంస్థకైనా సమాజానికి చేసిన సేవలతోనే చక్కని గుర్తింపు వస్తుందని ఎంఈఓ-1 ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గుర్తింపుకార్డులు, విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వి.కృష్ణారావు, ఎంఈఓ-2 కె.చిట్టిబాబు, హెచ్‌ఎం మాధవీబెహరా, ఉపాధ్యాయులు బైపల్లి పుణ్యావతి, విద్యా కమిటీ చైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జింకిభద్రలో ప్రత్యేక పూజలు

సోంపేట: జింకిభద్ర గ్రామ పంచాయతీ ఆసిరిపోలమాంబ దేవాలయం వద్ద గురువారం సింహ సంక్రమణం సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ శుభం కలగాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుకున్నారు.



పూజలు చేస్తున్న గ్రామస్తులు

వంశధార కాలువలో జంగిల్ క్లియరెన్స్



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి

సంతబొమ్మాళి: రైతులకు ఇచ్చిన మాటను జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి నిలబెట్టుకొన్నారు. బోరుభద్ర, మలగాం వంశధార కాలువలో పేరుకుపోయిన పొదలు, గుర్రెపు డెక్కలను తొలగించే పనులను గురువారం ప్రారంభించారు. ఈ నెల 12న వంశధార కాలువను ఆయన పరిశీలించిన విషయం తెలిసిందే. వెంటనే విషయాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణికి తెలియజేసి వారి సహకారంతో పనులు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎస్.వెంకటేష్, సవరయ్య, ఎం.భాస్కర్‌రెడ్డి, సీహెచ్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌కోర్ పరిశ్రమ వద్ద కార్మికుల ఆందోళన



యాజమాన్యంతో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ టెక్కలి మండలం రావివలస మెట్‌కోర్ ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమ వద్ద గురువారం కార్మికులు ఆందోళనకు దిగారు. వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సర్లాన బాలకృష్ణ తదితరులు కార్మికులతో కలిసి పరిశ్రమ ఎదుట నినాదాలు చేశారు. తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని, అలాగే గ్రామంలో గల మల్లన్న ఆలయ అభివృద్ధికి ముందుగా ప్రకటించిన విధంగా నిధులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, పార్టీ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి రావివలసలో పరిశ్రమ వద్దకు చేరు కున్నారు. కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. దీంతో కార్మికులు శాంతించారు. ఈమె తో పాటు ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు ఉన్నారు.

వ్యాధిని 'నులి'మేద్దాం



పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీతులసి

సంతబొమ్మాళి: డీ వార్మింగ్ డే మాప్ అప్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో టెక్కలి డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీతులసి కార్యక్రమాలను పరిశీలించారు. మాత్రలు వేసుకునే విధానాన్ని వివరించారు.

20న బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఈ నెల 20న బీపీ, షుగర్ పరీక్షల నిర్ధారణకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని పలాస యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంపల్లి సునీల్‌వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జీడి కార్మికులు, పరిసర ప్రాంతీయులు, అందరూ వినియోగించుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: మండలంలో గోకర్ణపురం గ్రామానికి చెందిన శీర రామకృష్ణ అనే యువకుడు ఇటీవల రైలు ప్రమాదంలో మృతిచెందాడు. ఇతని కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం పరామర్శించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం



జయరామచంద్రపురంలో పార్టీలో చేరినవారిని ఆహ్వానిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- గడప గడపలో మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి గడప వద్దకే ప్రభుత్వ పథకం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ఉందన్నారు. 3వ వార్డు పద్మనాభపురం, శివాజీనగర్, పెంటిబద్ర, జయరామచంద్రపురంలో పలు సమస్యలు గుర్తించామని, వాటిని పరిష్కరిస్తామన్నారు. గతంలో వృద్ధులు పింఛన్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాసేవారని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఇంకా ఎవరికైనా పథకాలు అందకపోతే సచివాలయాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు..

అనంతరం 3వ వార్డు జయరామచంద్రపులో పలువురు నేతలు వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీ సీనియర్ నేత మార్పు వెంకటరమణ కుటుంబం, సీపీఎం ముఖ్య నాయకుడిగా, ఏపీ భవన, నిర్మాణ రంగ కార్మిక సంఘం (ఏఐసీటీయూ)లో పలాస అధ్యక్షునిగా ఉన్న పిన్నింటి నాగేశ్వరరెడ్డి, పిన్నింటి క్రాంతిరెడ్డి, పిన్నింటి హైమావతి, సరస్వతి, చందు తదితరులు పార్టీలో చేరారు. వీరందరికి మంత్రి అప్పలరాజు కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, స్థానిక కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, ప్రభుత్వ విప్ శంకర్ పండా, ఇరిగేషన్ డైరెక్టర్ మల్ల రవికుమార్, యువజన నాయకులు హరిప్రసాద్, బోగేష్, పులిరాజు, దిలీప్ యాదవ్, టొంప తిరుపతి రావు, కొండి రాజారావు, ఉరిటి ఎర్రన్న, కిక్కర ఆది నారాయణ, రాంబాబు, మోహన్, వాసు, ప్రసాద్, లక్ష్మీ కాంతం, మాజీ కౌన్సిలర్ బతకల బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- నియోజకవర్గస్థాయి జేసీఎస్, కన్వీనర్ల బీమా నమోదు

కంచిలి: జగనన్న నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా పయనిస్తూ కొత్త పుంతలు తొక్కుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ నేతృత్వంలో గురువారం నియోజకవర్గస్థాయి జేసీఎస్ కన్వీనర్ల బీమా నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చి మాటపై నిలబడిన నాయకుడిగా జగనన్న నిలిచారని చెప్పారు. నేడు భారత్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వ్యవసాయ ఉత్పాదకత గణనీయంగా పెరిగాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన ప్రమాణాలు గతంలో కంటే మెరుగయ్యాయన్నారు. పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు మండలాలు, ఒక మున్సిపాల్టీ పరిధిలో 94 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయని, కన్వీనర్ల బీమా కల్పించేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కంచిలి, ఇచ్ఛాపురం ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, బోర పుష్ప, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, నేతలు కడియాల ప్రకాశ్, కారంగి మోహనరావు, తడక జోగారావు, దేవరాజ్ సాహు, గుమ్మడి రామదాసు, చాట్ల తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని ఆదుకుంటాం



కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి: ఇటీవల మూలపేట పోర్టు మార్గంలో ప్రమాదానికి గురైన బాధితుడు లక్ష్మినారాయణను అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భరోసా కల్పించారు. జిల్లా కేంద్రంలో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని గురువారం పరామర్శించారు. బాధితుడికి కృత్రిమ కాలు ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. పోర్టులో ఉపాధి కల్పించే విధంగా సంస్థతో ఇప్పటికే సంప్రదించామన్నారు. పూర్తిస్థాయిలో కోలుకునేలా వైద్య సదుపాయాలు కల్పిస్తామని భరోసా కల్పించారు. ఈయనతో పాటు విశ్వ సముద్ర సంస్థ జీఎం శంకర్, ప్రతినిధి శ్రీనివాసరావు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం పెద్దలవునిపల్లి పంచాయతీ చిన్నలవునిపల్లి ఎస్సీ కాలనీలో మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనం, మంచినీటి బోరు పనులకు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పూడి ఆశారాణి, కురమాన బాలకృష్ణారావు, చిన్ని జోగారావు, లవునిపల్లి ధనరాజ్, కణితి నారాయణమూర్తి, అంబోడి విష్ణు, శంబాన దానయ్య, తమిరి దేవేంద్ర, బొంగి హనుమంతురావు, బోరుభద్ర సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల వైద్య శిబిరం రేపు

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రోణంకి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం శ్రీ వేంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, జిల్లా కేంద్రంలోని కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్వీస్ పెన్షనర్లు, కుటుంబ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.